# డిశంబరులో ఉద్యోగుల నిరవధిక సమ్మె అనివార్యం

BSNL రాబడిలో **46** శాతం ఉద్యోగుల జీతభత్యాలకే పోతుందని, అందువలన సంస్థ నష్టాలలోకి వెళ్తుందని, దాన్ని నివారించటానికి, లక్షమంది ఉద్యోగులను VRS ద్వారా తొలగించాలని నిర్ణయం తీసుకున్న కేంద్రప్రభుత్వం మరియు యాజమాన్యం దాన్ని అమలు పర్చటానికి ప్రయత్నాలు చేస్తుంది. వాస్తవంగా సంస్థ నష్టాలలోకి వెళ్ళటానికి, ఉద్యోగుల వేతన ఖర్చులు ఎంతమాత్రం కాదు. ప్రభుత్వ వ్యతిరేక చర్యలను అధిగమించి ప్రవేటు కంపెనీల నుండి ఎదురయ్యే తీవ్రపోటీని తట్టుకొని సంస్థకు అధిక మొత్తాలలో రాబడిని సంపాదించింది కూడా ఈ ఉద్యోగులేనని మర్చిపోరాదు. సంస్థయెడల ప్రభుత్వ పక్షపాతధోరణి, మంత్రిత్వశాఖ వివక్షతల కారణంగానే కంపెనీ తీవ్రనష్టాలభారిన పడిందనేది నగ్న సత్యం. నైపుణ్యం, అనుభవం గల ఉద్యోగులున్న BSNL సంస్థకు, సర్వీసుల విస్తరణకు అవసరమైన నూతన టెక్నాలజీని సమకూర్చుకోవటానికి, పరికరాల కొనుగోలుకు అనుమతులు మంజూరు చేయకుండా, గ్లోబల్ టెండర్లను అడ్డుకుంటూ, కనీస అనుభవంలేని ప్రవేటు కంపెనీలకు, అట్టి అనుమతులను మంజూరు చేయటం వలననే, సంస్థ అభివృద్ధి కుంటుపడి వినియోగదారుల బేస్, దెబ్బతిని, సంస్థ నష్టాలభారీన పడింది.

రూరల్ సర్వీసుల నిర్వహణావ్యయం భర్తీ కొరకు, అమలుపరుస్తున్న ADC చార్జీలు రద్దు, USO ఫండు నిలుపుదల, సంస్థను ఆర్థికంగా బాగా దెబ్బతీశాయి. బహిరంగ వేలంలో, పాల్గొనే అవకాశాన్ని, ప్రవేటు ఆపరేటర్లకు ఇస్తూ, BSNL కు మాత్రం నిరాకరించటం వలన, నష్టాలు వచ్చే సర్కిల్స్‌తో సహా, అన్ని సర్కిల్స్‌లలో సంస్థ తన సర్వీసులను ప్రారంభించాల్సి వచ్చింది. అదే ప్రవేటు కంపెనీలు లాభాలు వచ్చే సర్కిల్స్‌లో మాత్రమే సర్వీసులను ప్రారంభిస్తూ నష్టాలు వచ్చే వాటికి జోలికి వెళ్ళటం లేదు. ఈవిధంగా వివిధ ప్రభుత్వ కారణాల రీత్యా మాత్రమే సంస్థ నష్టాలబాటలో పడిందే గాని, కేవలం ఉద్యోగుల వేతన బిల్లు వలన కాదనేది గ్రహించాలి. VRS ప్రతిపాదనకు ముందుగా పెండింగులో ఉన్న ఉద్యోగుల న్యాయపరమైన ఈక్రింది సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

1. **01.01.2007** నుండి **78.2** శాతం IDA విలీనం **(9.4%)** పరిష్కరించాలి.
2. సంస్థ నుండి బలవంతంగా వసూలు చేసిన, **8300** కోట్లు స్పెక్ట్రమ్ చార్జీలు మరియు DOT తీసుకున్న అప్పు, లైసెన్సు ఫీజులు రీఇంబర్స్‌మెంటు సుమారుగా **7500** కోట్లు (మొత్తం **15,800** కోట్లు) తిరిగి చెల్లించాలి.
3. పెన్షన్ రూలు 37A ప్రకారంగా BSNL ఉద్యోగులకు పెన్షన్ DOT చెల్లించాలి. FR-116 ప్రకారంగా, BSNL ఉద్యోగి జీతాల నుండి పెన్షన్ కంట్రిబ్యూషన్ DOT కి చెల్లించబడుతుంది. కాని, **2006**లో ఇచ్చిన **60% – 40%** పెన్షన్ చెల్లింపుల విషయంలో స్పష్టమైన వివరణ ఇవ్వాలి.
4. నిలుపుదల చేసిన LTC - MRS సౌకర్యాలను పునరుద్ధరించాలి.
5. ఐదురోజుల పనిదినాలు అమలుపర్చాలి.
6. లాభాలతో సబంధంలేని బోనస్‌ను కేంద్రప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే BSNL ఉద్యోగులకు చెల్లించాలి.
7. వేతన సవరణ అమలు జరిగేవరకు ఆగకుండా, **01.10.2011** నుండి **50** శాతం IDA ను మూలవేతనంలో కలపాలి.
8. రైల్వేబోర్డు అమలు పరుస్తున్న వాలంటరీ రీప్లేస్‌మెంటు స్కీమును BSNL ఉద్యోగులకు కూడా అమలుపర్చాలి.

సంస్థలోని అన్ని యూనియన్లు సమిష్టిగా పోరాడి సాధించుకోవాల్సిన అంశాలు ఇవి. ఉద్యోగులను చైతన్యపర్చటం ద్వారా V.R.S. ను ఎదుర్కొని, పైన తెల్పిన సమస్యలను పరిష్కరించుకోవటానికి, "నిరవధిక సమ్మె" ఒక్కటే సరైన ఆయుధం. కావున అన్ని ఉద్యోగ సంఘాలు ఆ దిశలో Home Work ప్రారంభించాలి.

**NFTE-AP-10-11-2011**